ప్రతి అక్షరం ప్రజాహితం
RNI TITLE CODE: 16425
www.andhrapragathi.com
నేటి ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి -01 సంచిక - 225 ఆదివారం 07 ఏప్రిల్ 2024, ఎడిటర్: సీఎం. శ్రీనివాస్ , పేజీలు - 4 , వెల -03/-

# నన్ను చంపేస్తారేమో..? వైఎస్ సునీత సంచలన వ్యాఖ్యలు..!



**ఆంధ్ర ప్రగతి/అమరావతి ఏప్రిల్ 06:** మాజీ మంత్రి వైఎస్ వివేకాహత్య కేసులోని హంతకులు దర్జాగా బయట తిరుగుతున్నారని, వారు నన్ను కూడా నరికి చంపినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదని వైఎస్ వివేకా కూతురు సునీత ఆందోళన వ్యక్తం చేశారు.హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె అవినాష్‌రెడ్డి, సీఎం జగన్ పై తీవ్ర ఆరోపణలు చేశారు.వివేకా హత్యను నా కుటుంబంలోని వారే హత్య చేశారనేదాన్ని మొదట్లో నమ్మలేదని పేర్కొన్నారు. వారిని నమ్మడమే తాను చేసిన పొరపాటు అని అన్నారు. అవినాష్‌రెడ్డి నిందితుడని సీబీఐ చెబుతోందని, అతడిని సీబీఐ అరెస్టు చేయకుండా రెండు రోజులు అడ్డుకున్నారని ఆరోపించారు. జగన్ అసెంబ్లీలో అవినాష్‌రెడ్డికి క్లీన్ చిట్ ఇవ్వడాన్ని ఆమె తప్పుబట్టారు.జగన్‌పై సీబీఐ, ఈడీ కేసుల్లో ఎంతో జాప్యం జరుగుతోందని, జగన్ కేసులో పదేళ్ల తర్వాత కూడా ట్రయల్ మొదలు కాలేదని వివరించారు. 'మా నాన్న హత్య కేసుపై ఐదేళ్లుగా పోరాడుతున్నా. చదువు, తెలివి, స్థోమత ఉన్నా ఏమి చేయలేకపోతున్న. నా పోరాటం నా కోసమే కాదు. సామాన్యుల కోసమని' వెల్లడించారు. అవినాష్‌రెడ్డి అధికారంలోకి రాకూడదనేది నా లక్ష్యమని, నిజాలు చెప్పాల్సిన బాధ్యత నాది అని స్పష్టం చేశారు. ఆపై ప్రజలే నిర్ణయిస్తారని అన్నారు.నా పోరాటంలో ఎవరినైనా..ఏపార్టీ నేతలనైనా కలుస్తానని తేల్చి చెప్పారు. నా వెనుక ఎలాంటి రాజకీయ పార్టీలు లేవని, వైసీపీ కార్యకర్తలు కూడా నా వెంట ఉన్నారని తెలిపారు. జగన్ జైల్లో ఉన్నప్పుడు షర్మిలే పార్టీని నడిపించిందని, ఉప ఎన్నికల్లోనూ షర్మిల నిలబడి వైసీపీని గెలిపించిందని గుర్తు చేశారు.

# వైసీపీకి మరో షాక్..

## - పూతలపట్టు ఎమ్మెల్యే కాంగ్రెస్‌లోకి..!

**ఆంధ్ర ప్రగతి/అమరావతి ఏప్రిల్ 06:** ఏపీలో వైసీపీకి వరుస షాక్‌ల మీద షాకులు తగులుతున్నాయి. 24 గంటల వ్యవధిలో మరో ఎమ్మెల్యే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వైఎస్సార్ జిల్లాలో ప్రచారంలో ఉన్న ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పూతలపట్టు నియోజకవర్గానికి చెందిన వైసీపీ ఎమ్మెల్యే ఎం.ఎస్ బాబు కు కాంగ్రెస్ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ముఖ్యంగా వైసీపీకి ఎన్నికలు సమీపిస్తున్న వేళ ముఖ్యనేతలు అంతా పార్టీకి గుడ్ బై చెప్పేస్తున్నారు. పల్నాడు జిల్లాకు చెందిన ముఖ్య నేత ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి వైసీపీని వీడిన సంగతి తెలిసిందే. ఈనెల 6న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో చేరబోతున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇకపోతే కేంద్రమాజీమంత్రి కిల్లి కృపారాణి సైతం వైసీపీకి గుడ్ బై చెప్పేసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అంతేకాదు అనంతపురం జిల్లా వైసీపీ కీలక నేత, ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ సైతం పార్టీకి రాజీనామా చేశారు. తాజాగా వైసీపీకి మరో బిగ్ షాక్ తగిలింది. పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. వైసీపీకి గుడ్ బై చెప్పిన ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వైఎస్ఆర్ కడప జిల్లాలో ఎన్నికల ప్రచారంలో ఉన్న పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలను కలిశారు. ఈ సందర్భంగా పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు మెడలో కాంగ్రెస్ పార్టీ కండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు.

### టికెట్ దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తి

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి దెబ్బమీద దెబ్బ తగులుతుంది. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో మరో వికెట్ పడింది. దీంతో వైసీపీ వీడుతున్న వారి సంఖ్య పెరిగింది. తాజాగా పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు వైసీపీకి గుడ్ బై చెప్పేశారు. ఎంఎస్ బాబు ఇవాళ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల సమక్షంలో ఎంఎస్ బాబు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇకపోతే ఎంఎస్ బాబు గత ఎన్నికల్లో ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం అయిన పూతలపట్టు నుంచి పోటీ చేసి గెలుపొందారు. అయితే వచ్చే ఎన్నికల్లో వైసీపీ అవకాశం ఇవ్వలేదు. దీంతో పార్టీ మారాలని నిశ్చయించుకున్నారు. ఈ క్రమంలో వైసీపీకి వీడ్కోలు చెప్పి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.



### సంచలనం రేపిన వీడియో

ఎంఎస్ బాబును కాదని సునీల్ కుమార్‌ను వైసీపీ అభ్యర్థిగా ప్రకటించింది. దీంతో అసంతృప్తికి గురైన ఆయన వైసీపీపైనా, సీఎం జగన్‌పైనా తీవ్ర విమర్శలు చేస్తూ వీడియో విడుదల చేశారు. సీఎం జగన్ చెప్పిన అన్ని హామీలు అమలు చేశానని.. ఈ ఐదేళ్లు ఏది చెబితే అదే చేశానని ఆ వీడియోలో ఎమ్మెల్యే బాబు తెలిపారు. వైసీపీ అధిష్టానం ఆదేశాల ప్రకారం నడుచుకున్నానని అలాంటప్పుడు వ్యతిరేకత వస్తే అది పార్టీ మీద రావాలే తప్ప తన మీద ఎందుకు అని నిలదీశారు. అంతేకాదు తాను ఏం తప్పు చేశానో.. ఎందుకు టికెట్ నిరాకరించారో చెప్పాలని కోరారు. సీఎం జగన్ ఆదేశాల మేరకు తాను గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో తిరిగానని చెప్పుకొచ్చారు. ఈ ఐదేళ్లలో ఒక్కసారి కూడా తనను పిలిచి సీఎం జగన్ మాట్లాడిన దాఖలాలు లేవు అని..అలాంటిది తనపై వ్యతిరేకత వ్యక్తం అవుతుందని ఎలా చెప్తారని నిలదీశారు. అంతేకాదు తిరుపతి, చిత్తూరు జిల్లాల్లోని వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యేలుగా ఉన్న ఓసీలను మార్చలేదని...కేవలం దళితుల పట్లనే అన్యాయం జరుగుతుందంటూ వీడియోలో ఆరోపించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి అత్యంత సన్నిహితుడు అయిన ఎంఎస్ బాబు వీడియో విడుదల చేయడంపై మంత్రి సైతం అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

# జగన్ అనే బచ్చా జోలికి వచ్చాడు..వదిలిపెట్టను నేనేంటో చూపిస్తా..!



**ఆంధ్ర ప్రగతి/అమరావతి ఏప్రిల్ 06:** సార్వత్రిక ఎన్నిక తర్వాత టీడీపీ జనసేన బీజేపీ కూటమి అధికారంలోకి రావడం తథ్యమని, తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మరుసటిరోజు నుంచే తానేంటో, తన పవరేంటో వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డికి చూపిస్తానని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు.తన ఎన్నికల ప్రచారంలో భాగంగా, వెస్ట్ గోదావరి జిల్లా నరసాపురంలో జరిగిన ప్రజాగళం సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఏపీ బాగుపడాలంటే ఎన్డీయే కూటమి అధికారంలోకి రావాలని, రాష్ట్రాన్ని బాగు చేసే శక్తి ఈ జలగ జగన్ మోహన్ రెడ్డికి లేదని విమర్శించారు. ఈ 40 ఏళ్ల కెరీర్‌లో నాలాంటి వాడి జోలికి ఎవడూ రాలేదు... ఈ బచ్చా నా జోలికి వచ్చాడు... చూపిస్తా... వదిలిపెట్టేది లేదు... చరిత్రలో ఆయన స్థానం ఏంటో చూపిస్తా అంటూ వార్నింగ్ ఇచ్చారు.ఈ అబద్ధాలకోరు జగన్‌ను చూస్తే సినిమా నటుడు నాగభూషణం గుర్తొస్తాడు. ఏపీలో రూ.13 లక్షల కోట్ల అప్పులు తెచ్చారు... మన నెత్తిన అప్పుల కుంపటి ఉంది. నిన్ననే రాష్ట్రంలో ఖజానా ఖాళీ అయిపోయింది... ఇవాళ ఐదో తారీఖు... ఉద్యోగులకు జీతాలు వచ్చాయా? రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు వచ్చాయా? నిన్న కూడా వృద్ధులకు, వితంతువులకు పెన్షన్లు ఇవ్వలేక డ్రామాలు ఆడి, శవ రాజకీయాలు చేసిన నీచుడు ఈ జగన్ మోహన్ రెడ్డి అంటూ ధ్వజమెత్తారు. శవ రాజకీయం అనేది వైకాపా డీఎన్ఏలోనే ఉంది. తండ్రి చనిపోతే, తండ్రి లేని బిడ్డను అంటూ సానుభూతి పొందాడు. బాబాయ్‌ని ఈయనే చంపేసి,

వివరాలు 2లో

# బాబును నమ్మడమంటే పులి నోట్లో తలపెట్టడమే..!



**ఆంధ్ర ప్రగతి/కావలి ఏప్రిల్ 06:** ప్రజలతో బాబుది అతకని బంధం అని సీఎం జగన్ పేర్కొన్నారు. తాజాగా నెల్లూరు జిల్లా కావలిలో నిర్వహించిన మేమంతా సిద్ధం బహిరంగ సభలో ఆయన మీడియాతో మాట్లాడారు.చంద్రబాబును నమ్మడం అంటే పులి నోట్లో తలపెట్టడమే. 2014 ఈ ముగ్గురు కూటమీగా ఏర్పడ్డారు. రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. చేశారా..? ఆడబిడ్డ పుడితే మహాలక్ష్మీ పథకం రూ.25వేలు డిపాజిట్ చేస్తానన్నాడు చేశాడా..? పొదుపు సంఘాల రుణాలు పూర్తిగా మాఫీ చేస్తామన్నారు చేశారా..? అని ప్రశ్నించారు.పేదలను చంద్రబాబు ఎప్పుడూ పట్టించుకోడన్నారు. మీ బిడ్డ జగన్ పేదల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి.. వాటిని అమలు చేస్తున్నామన్నారు. చంద్రబాబు కుట్రలు, కుతంతాలు చేయడం తప్ప ప్రజల కోసం చేసేది ఏం లేదన్నారు. ఇప్పటివరకు మూడుసార్లు ముఖ్యమంత్రి అయ్యానని గొప్పలు చెప్పుకుంటున్న సీఎం చంద్రబాబు ఏ ఒక్క హామీని అయినా నెరవేర్చారా అని ప్రశ్నించారు. చంద్రబాబు ని నమ్మితే.. బంగారు కడియం-పులి కథనే గుర్తు పెట్టుకోండి అని సూచించారు. రాష్ట్ర భవిష్యత్ ను కాపాడుకునే యుద్ధంలో సిద్ధమేనా అన్నారు.

# పెన్షన్ రాజకీయంతో వృద్ధుల మృతి.. ఈ పాపం ఎవరిది..?

**ఆంధ్ర ప్రగతి/అమరావతి ఏప్రిల్ 6:** ఏపీలో ఎన్నికలవేళ పెన్షన్ రాజకీయం పెను దుమారాన్ని సృష్టిస్తోంది. ఈ క్రమంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒకరి మీద ఒకరు విమర్శలు చేసుకుంటూ యుద్ధానికి సై అంటూ రాళ్లు రువ్వుకుంటున్నారు.దానికి వృద్ధుల పెన్షన్ల కేంద్రాలు వేదికలయ్యాయి. వైసీపీ చేసిన రాజకీయం పుణ్యమా అని 33 మంది వృద్ధులు చనిపోయారు అని కూటమి ఆరోపిస్తే, లేదు బాబు చేసిన రాజకీయానికే పాపం వారంతా బలైపోయారని కామెంట్స్ చేస్తున్నారు. ఇక మూడో తేదీ నుంచే పెన్షన్లు ఇస్తామని వారం రోజుల ముందుగా ప్రకటించినా వాలంటీర్ల ద్వారా వద్దని ఈసీ ఇచ్చిన ఆదేశాలతో వైసీపీ రాజకీయానికి తెరలేపింది. ఈ క్రమంలోనే వృద్ధులను మానసికంగా టార్చర్ చేసారు అని ప్రతిపక్షం ఆరోపణ.ఇక పెన్షన్ ఇస్తున్న రోజు సచివాలయాల వద్దకు అనేక మంది పరుగులు తీసిన ఘటనలు మీరు చూసే వుంటారు. ఈ నేపథ్యంలోనే పలు చోట్ల 33 మంది వృద్ధులు చనిపోయారని వినికిడి. అయితే ఇక్కడ ఆ చనిపోయిన మనుషులు మాత్రం ఎవరన్న విషయం ఆ దేవుడికి తప్ప



ఇంకొకరికి తెలియదు. ఏదిఏమైనా నేడు ఆంధ్ర రాజకీయం శవాల ఊరేగింపులు నడుమ జరుగుతోంది అనడంలో సందేహమే లేదు. ఇది నేతలు సిగ్గు పడాల్సిన విషయం అంటూ కొంతమంది విమర్శకులు భావిస్తున్నారు. ఖజానాలో ఉన్న డబ్బులన్నీ కాంట్రాక్టర్లకు వదిలేసి, ముసలివాళ్ళ పెన్షన్లకు మాత్రం, అప్పుల మీద ఆధారపడింది ఈ వైసీపీ ప్రభుతం అని బాబు, కొడుకులు ఊరేగుతూ మాట్లాడుతుంటే, సొంత మామనే లేపేసిన బాబుకి ఈ అవ్వాతాతలు ఒక లెక్కా అని జగన్ బస్సు యాత్రలో మైకులు పగిలిపోయేలా మాట్లాడుతున్నాడు.ఏది ఏమైనా గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తున్నది రాక్షస రాజకీయం అని రాజకీయ ఉద్దండులు మాట్లాడు కుంటున్నారు. వృద్ధుల ప్రాణాలు పోకున్నా వారు చనిపోవాలని నీచ రాజకీయాలు చేస్తున్నారని మండిపడుతున్నారు.

వృద్ధుల శవాల కోసం కాచుకు కూర్చున్న వైసీపీ నేతలు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని రాజకీయం చేస్తే బావుంటుంది, లేదంటే రాబోయే ఎన్నికల్లో డిపాజిట్లు గల్లంతు కావడం ఖాయమని అంటున్నారు. అదేవిధంగా సగటు వృద్ధుడు అయిన బాబు ఈ వృద్ధాప్య రాజకీయం మానుకుంటే ఆరోగ్యానికి మంచిదని సూచిస్తున్నారు.

# ఇండియా కూటమిని బలపరుద్దాం మోడీని ఇంటికి సాగనంపుదాం

**- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే రామాంజనేయులు**




**ఆంధ్ర ప్రగతి/నంద్యాల,ఏప్రిల్ 6**: దేశవ్యాప్తంగా త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమిని బలపరిచి మోడీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు పిలుపునిచ్చారు. శనివారం నంద్యాల పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కే రామాంజనేయులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రానున్న పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికలలో ఇండియా కూటమి పొత్తులో భాగంగా సిపిఐ పార్టీకి ఒక ఎంపీ, 8 అసెంబ్లీ స్థానాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో పత్తికొండ సిపిఐ అభ్యర్థిగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సి రామచంద్రయ్య పోటీ చేస్తున్నారని. సిపిఐ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ సిపిఐ నంద్యాల జిల్లా సమితి నుంచి రామచంద్రయ్య విజయాన్ని కాంక్షిస్తూ ఇండియా కూటమి అభ్యర్థి విజయానికి కృషి చేస్తామన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికలలో ఎన్డీఏ కూటమి బిజెపి పార్టీని అధికారం నుండి గద్దె దింపడానికి ఇండియా కూటమి తరపున విస్తృతంగా ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న మతోన్మాద బిజెపి, కార్పొరేట్ శక్తులకు అండగా నిలుస్తున్న మోడీ ప్రభుత్వాన్ని అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి గత పది సంవత్సరాల కాలంలో బిజెపి ప్రభుత్వాన్ని అడ్డుకున్న ఇండియా కూటమి విజయానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఇంతవరకు బిజెపి ప్రభుత్వంతో అంట కాగిన వైసీపీ ప్రభుత్వాన్ని, ప్రస్తుతం ఎన్డీఏ కూటమి పక్షాలైన టిడిపి, జనసేన అధికారంలోకి రాకుండా ఇండియా కూటమికి ప్రజలు పట్టం కట్టాలని సిపిఐ తరుపున ఓటరు మహాశయులందరికీ విజ్ఞప్తి చేస్తున్నామని కే రామాంజనేయులు పేర్కొన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాధాకృష్ణ, సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మోట రాముడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు భాస్కర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి శివయ్య, సిపిఐ నాయకులు సి ప్రతాప్, శ్రీనివాసులు, హరినాథ్, సుబ్బారెడ్డి, ఏఐఎస్ఎఫ్ నాయకులు సురేష్, ప్రతాప్ ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ అనే బచ్చా జోలికి వచ్చాడు..వదిలిపెట్టను నేనేంటో చూపిస్తా..!

(మొదటి పేజీ తరువాయి)

మా తండ్రి పోయాడు, బాబాయ్ లేదు... నాకే ఓటేయండి అని అడిగే పరిస్థితికి వచ్చాడు. ఈయనను చూస్తే నాకు పాత సినిమాల్లో విలన్ నాగభూషణం గుర్తుకు వస్తాడు. వీళ్లే చంపి, వీళ్లే దండేసి, ఆ కేసును ఎదుటివాళ్లపై వేసే నీచ, నికృష్టులు వీరని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో రైతులు దీనావస్థలో ఉన్నారు, రోజుకు ముగ్గురు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దేశంలోని మిగతా చోట్ల అప్పుల బాధ తక్కువగా ఉంది, కానీ ఏపీలో రైతుల్లో 93 శాతం మంది అప్పుల్లో ఉన్నారు. వైసీపీ రైతులను దగా చేసింది. 2014లో రైతు రుణమాఫీ చేసిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం. రైతు రథం కింద ట్రాక్టర్లు ఇచ్చాం, భూసార పరీక్షలు చేసి పోషకాలు అందించాం. కోస్తాలో ఆక్వా కల్చర్ అభివృద్ధి చేశాం. రాయలసీమలో పెద్ద ఎత్తున హార్టీకల్చర్‌ను ప్రోత్సహించాం, తద్వారా వ్యవసాయాన్ని లాభసాటి చేశాంమన్నారు. గత ఎన్నికల ముందు రైతులకు రూ.12,500 ఇస్తామని చెప్పాడు... కానీ ఇచ్చింది రూ.7,500. కేంద్రం రూ.6 వేలు ఇస్తే, ఈ పెద్ద మనిషి మీకు ఇచ్చింది ముష్టి రూ.7,500. 2014-19 మధ్య ఏపీ ఆక్వాను దేశంలోనే నెంబర్ వన్ చేశాం. ఇవాళ అన్ని ధరలు పెరిగిపోయాయి. ఫీడ్ ధర పెరిగింది, మందుల ధర పెరిగింది, కరెంటు బిల్లులు, ఏఎంసీ సెస్, నీటి ధర, ట్రాన్స్‌ఫార్మర్ రేట్లు పెంచారు... రూ.1.50కే కరెంటు ఇస్తామని చెప్పి, ఇప్పుడు జోన్, నాన్ జోన్ విధానం తెచ్చాదా, లేదా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.

# నేను చేసిన అభివృద్ధి చూపిస్తాను. మీరు చేసిన అభివృద్ధి చూపిస్తారా.. పెద్దమనిషి: మంత్రి బుగ్గన




**ఆంధ్ర ప్రగతి/డోన్, ఏప్రిల్ 6:** నేను చేసిన అభివృద్ధి నీ చూపిస్తాను. మీరు చేసిన అభివృద్ధి చూపిస్తారా పెద్దమనిషి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి గారు అని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు, శనివారం డోన్ పట్టణంలోని ఆయన స్వగృహం నందు ముందర ఉన్న మున్సిపాలిటీ పార్కు నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డోన్ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడిన మాటలు ఏమనగా మంత్రి బుగ్గన డోన్ లో లేరు అని పారిపోయాడు అని అంటున్నారు నేను ఎక్కడికి పారిపోలేదు పెద్దమనిషి రాష్ట్ర పనుల నిమిత్తం ఢిల్లీకి పోయాను తప్ప నేను ఎక్కడికి పారిపోలేదు అని అన్నారు, నేను చదువుకునే టైమ్ నుంచి నేను రాజకీయాలలో ఉన్నాను మీరు 1993 సంవత్సరంలో ఎంపీగా పోటీ చేశారు పదివేల మెజార్టీతో గెలుపొందారు కానీ నేను మా సొంత గ్రామమైన బేతంచెర్ల లోనే సర్పంచిగా పనిచేస్తూ అంచలంచెలుగా ఎదిగి ఇప్పుడు మంత్రిని అయ్యాను నేను మంత్రిని అయిన తర్వాత డోన్ కు 100 పడకల ఆసుపత్రి బీసీ రెసిడెన్షియల్ బాలికల హాస్టల్ డోన్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి తారు రోడ్డు సోమయాజుల పల్లె నుంచి డోన్ వరకు నేషనల్ హైవే, గోరుకల్లు రిజర్వాయర్ నుంచి డోన్ నియోజకవర్గం లోని దాదాపు 450 కోట్లతో ప్రతి ఇంటికి త్రాగునీరు అందిస్తున్నాము, కర్నూలులోని సిల్వర్ జూబ్లీ కాలేజీ చెప్పాలంటే టైం సరిపోదు ఇవన్నీ నేను చేశాను మీరు ఏమి చేశారు చూపిస్తారా నేను చూపిస్తాను మీరు రండి అని కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి గారికి తెలియజేస్తున్నాను అన్నారు, 30 సంవత్సరాలు నేను అధికారంలో లేను కానీ మీరు 40 సంవత్సరాలు అధికారంలోనే ఉంటూనే ఉన్నారు కానీ మీరు ఏమీ అభివృద్ధి చేశారు డోన్ కి అని బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు 2019నుండి2024 లో మాత్రమే నేను అధికారంలో ఉన్నాను ఈ నాలుగు సంవత్సరాలలో నేను చేసిన అభివృద్ధిని చూపిస్తాను మీరు చేసిన అభివృద్ధిని చూపిస్తారా అని కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి కి ఘాటుగా వ్యాఖ్యానించారు, అదేవిధంగా మీరు రైల్వే శాఖ సహాయ మంత్రిగా ఉండి ఏమి చేశారు కోచ్ ఫ్యాక్టరీ తెస్తాను అన్నారు కనీసం డబ్బా రేకుల ఫ్యాక్టరీనే తెచ్చారా అని అన్నారు మీరు నన్ను ఓడించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు కదా అది ఏమిటి నన్ను ఓడించడమేమిటి మీరు గెలిస్తే ప్రజలకు ఏమి చేస్తారో చెప్పండి అంతేకానీ అభివృద్ధిని అడ్డుకోవద్దండి అని అన్నారు ఈ కార్యక్రమంలో మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, డోన్ మండలం ప్రజా పరిషత్ అధ్యక్షులు రేగటి రాజశేఖర్ రెడ్డి, డోన్ మున్సిపాలిటీ చైర్మన్ సప్తశైలా రాజేష్, డోన్ జడ్పిటిసి రాజకుమార్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లంపల్లి రామచంద్రుడు, డోన్ సహకార బ్యాంకు సొసైటీ డైరెక్టర్ సోమేశ్ యాదవ్, డోన్ నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ కౌన్సిలర్ దినేష్ గౌడ్, మిట్ట రవి, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్, నంద్యాల జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోస్ట్ ప్రసాద్, పట్టణ యూత్ లీడర్ రాజ వర్ధన్, కౌన్సిలర్ మహేష్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, కౌన్సిలర్ నాగేంద్ర, బోన్ చెరువు పల్లె సర్పంచు కంబగిరి, దేవరబండ మధుసూదన్ రెడ్డి, కాప్షన్ మెంబర్ రఫీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డోన్ మండలం అధ్యక్షులు దొరపల్లె చిరంజీవి, వివిధ గ్రామాల సర్పంచులు వార్డు మెంబర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అరకు టికెట్ ఇవ్వలేదని ఆత్మహత్య చేసుకోవాలనుకున్నా.. టీడీపీ నేత దొన్ను దొర సంచలన వ్యాఖ్యలు



**ఆంధ్ర ప్రగతి/అరకు,ఏప్రిల్ 6:** పొత్తులో భాగంగా అరకు టికెట్‌ను బీజేపీకి కేటాయించడం పట్ల టీడీపీ నేత దొన్ను దొర తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ టికెట్ కేటాయించకపోవడంతో మనస్తాపం చెందిన ఆయన కుటుంబంతో సహా ఆత్మహత్యకు సిద్ధమయ్యాడు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు. ' నేను, నా భార్య, కుమారుడు అందరం ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నాం.కానీ చివరి క్షణంలో మా కుమారుడితో కలిసి మరోసారి ఆలోచన చేశాం. మనం చనిపోతే మనపై నమ్మకం పెట్టుకున్న కార్యకర్తలు ఏమైపోతారని ఆలోచించాం. కార్యకర్తల భవిష్యత్తు ఆలోచించి ఆత్మహత్య ఆలోచనను విరమించుకున్నా' అని అరకు టీడీపీ ఇన్‌ఛార్జి దొన్నుదొర ఆవేదన వ్యక్తంచేశారు.అరకులో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు అప్పులు చేసి అనేక కార్యక్రమాలు నిర్వహించానని దొన్నుదొర తెలిపారు. పార్టీ బలోపేతానికి చాలా కృషి చేశానని అన్నారు. దీనివల్ల తీవ్ర అప్పుల్లో కూరుకుపోయానని తెలిపారు. దీంతో ఆత్మహత్య చేసుకోవాలని అనుకున్నానని.. కాకపోతే ఆత్మహత్య సరికాదని ధైర్యంగా ఎదుర్కోవాలని నిర్ణయించుకున్నా అని చెప్పారు. ఎవరు ఆదరిస్తే వారికి మద్దతిస్తామని తెలిపారు. లేదంటే ఇండిపెండెంట్‌గా పోటీలో ఉంటానని ప్రకటించారు.

# బీసీలతో పెట్టుకుంటే వైసీపీ పార్టీకి పుట్టగతులు ఉండవు జగన్మోహన్ రెడ్డి

**- రాష్ట్ర టిడిపి నాయకులు వై. నాగేశ్వరరావు యాదవ్**




**ఆంధ్ర ప్రగతి/డోన్, ఏప్రిల్ 6:** డోన్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బీసీలపై రోజురోజుకు జరుగుతున్న అత్యాచారాలను ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వై నాగేశ్వరరావు యాదవ్ పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ,శ్రీనివాసులు, రంగనాథమయ్య, శ్రీనివాసులు యాదవ్, తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వై నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ:ప్రస్తుతం ఈ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రాజారెడ్డి రాజ్యాంగాన్ని రచించుకొని రాజారెడ్డి రాజ్యాంగాన్ని ప్రస్తుత ఈ సైకో ప్రభుత్వం అమలు చేస్తుంది. దానిలో భాగంగానే బీసీలపై రోజురోజుకు హత్యలు దాడులు ఎక్కువైపోతున్నాయి వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క బిసి తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచి తెలుగుదేశం పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.బీసీల ప్రాణాలు తీస్తున్న జగన్ రెడ్డిని రాష్ట్రం నుండి తరిమికొడతాంజగన్ రెడ్డి అరాచకాలకు వంత పాడేందుకు నిరాకరించారని తోట చంద్రయ్య అనే బీసీని పట్ట పగలు,నడిరోడ్డుపై పీక కోసి హత మార్చారు.కంచర్ల జల్లయ్య, అమర్నాథ్ గౌడ్, ఏగిరెడ్డి కృష్ణ లాంటి ఎంతో మంది బీసీల ప్రాణాలను హరించారు.మొన్నటికి మొన్న కడప జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరంలో చేనేత వర్గానికి చెందినసుబ్బారావు ఆస్తులు లాక్కుని, కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకునేలా చేశారు.తాజాగా.. కడప జిల్లా పెండ్లిమర్రి మండలం యాదాపురంలో శ్రీనివాసులు అనే బీసీ ఆస్తిని జగన్ రెడ్డిమేనమామ రవీంద్రనాథ్ రెడ్డి ముఖ్య అనుచరుడు నాగపుల్లారెడ్డి కబ్జాచేసి, రెవెన్యూకలిసి రికార్డులు కూడా మార్చేశాడు.అధికారులతోకలెక్టర్కు ఫిర్యాదు చేశాడని పొలంలోనే హత్య చేశారు. ఎస్పై సునీల్ రెడ్డితో కలిసి కేసును నీరుగార్చేందుకు ప్రయత్నించారు.ఈ రాష్ట్ర ప్రభుత్వం బి సి ఎస్ సి ఎస్ టి మైనారిటీ సామాజిక వర్గాలను ఊచ కోత కోస్తుంది ఈ రాష్ట్రం ప్రభుత్వం. అయ్యా జగన్ మోహన్ రెడ్డి గారు గడిచిన ఈ ఐదు సంవత్సరంలలో మీ భూ,దన దాహం తీరలేదా. బీసీలపై కపట ప్రేమలు నటిస్తూ బీసీలను అన్ని విధాలుగా అనగా తొక్కుతూ, బీసీల పై కపట కన్నీళ్లు రాల్చడం ఈ రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారు ఇకపై మీ ఆటలు సాగవు రాబోయే ఎన్నికలలో బీసీలంతా ఏకమై మీకు ఖచ్చితంగా తగిన గుణపాఠం చెబుతారు.

# భువనేశ్వరిని కలిసిన టిడిపి నాయకులు

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల ఏప్రిల్ 06:** నిజం గెలవాలి పర్యటన సందర్భంగా నంద్యాల జిల్లా కి విచ్చేసిన నారా భువనేశ్వరిని నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ ఎండి ఫరూక్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలసిన నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు కంచర్ల సురేష్ రెడ్డి,38వ వార్డు టీడీపీ సీనియర్ నాయకుడు తాటికొండ బుగ్గరాముడు,.



## చాబోలు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు వైసీపీలో చేరిక





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల రూరల్ ఏప్రిల్ 06:** నంద్యాల మండలం చాబోలు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు గ్రామ వైసీపీ నాయకులు నాగనంద రెడ్డి, తిమోతి ఆద్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్ష్యంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వీరందరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు పార్టీ భలోపేతానికి రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి విజయానికి కృషిచేయాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడుతూ.... నంద్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అలాగే రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు పాలను ఆకర్షితులైన వీరందరు నేడు పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. నేటి నుండి అందరు శిల్పా కుటుంబ సభ్యులని మీ అందరికి ఎల్లవేలలా భరోసా ఉంటామని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో మావాన్, రవి, ప్రతాప్ మోషే, ప్రతాప్ ,తదితరులు ఉన్నారు.

## తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధిగా షేక్ మాబు బాషా (గుల్లి) నియామకం





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల ఏప్రిల్ 06:** నంద్యాల జిల్లా తెలుగు యువత నూతన కమిటీలో నంద్యాల శ్రీకాంత్ పట్టణం దేవనగర్ కు చెందిన షేక్ మాబు బాషా (గుల్లి) ని నంద్యాల జిల్లా తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధిగా మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ , టిడిపి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ నంద్యాల జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధిగాషేక్ మాబు గుల్లి ని నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా షేక్ మాబు బాషా (గుల్లి) మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి నేను చేసిన కార్యక్రమాలను మెచ్చి ఈరోజు నన్ను తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధిగా నియమించడం చాలా సంతోషంగా ఉందన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ ఆశయాలను కొనసాగిస్తూ, తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. నాకు ఈ పదవి లభించడానికి కృషి చేసిన మాజీ మంత్రి టిడిపి నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి ఫరూక్ కు, టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ కు , టిడిపి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఏఎన్ఎండి ఫిరోజ్ కు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం షేక్ మాబు బాషా (గుల్లి) కి ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.



# పొత్తు ధర్మంలో అభ్యర్థుల విజయానికి కృషి చేస్తాం

**- నంద్యాలలో ఘనంగా బిజెపి అవిర్భావ దినోత్సవ వేడుకలు**

**- 1980 ఏప్రిల్ 6 పుట్టిన పార్టీ**

**- 44 ఏళ్లుగా వారసత్వ రాజకీయాలకు అతీతంగా బిజెపి ప్రస్థానం**





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల ఏప్రిల్ 06:** రాష్ట్రవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల్లో పొత్తు ధర్మంలో టికెట్టు పొందిన అభ్యర్థుల విజయానికి బిజెపి శ్రేణులు కృషి చేస్తారని నంద్యాల బిజెపి పార్లమెంట్ కో ఆర్డినేటర్ అభిరుచి మదు పేర్కొన్నారు. స్థానిక బిజెపి పార్టీ కార్యాలయం వద్ద బిజెపి 44 వా ఆవిర్భావం సందర్భంగా ముఖ్యనాయకుల మధ్య జండా ఎగురవేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సంగర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పొత్తు ధర్మం పాటిస్తూ టికెట్టు పొందిన అభ్యర్థుల విజయానికి కృషిచేస్తామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లో బిజెపి శ్రేణులు పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తామని అన్నారు. బిజెపి పార్టీ 1980 ఏప్రిల్ 6 పుట్టిందని నేటికీ 44 సంవత్సారాలు అయిందని అన్నారు. జాతీయవాద రాజకీయ పార్టీగా, వార సత్వ రాజకీయాలకు అతీతంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని నిలబడిన పార్టీ అని అభివర్ణించారు. 2014,2019 లో బిజెపి అఖండ మెజారిటీ సాధించిందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల మనషి అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కసెట్టీ చంద్రశేఖర్, నిమ్మకాయల సుధాకర్, లక్ష్మీరెడ్డీ, స్వాతి, బాలు, ఉపేంద్ర రెడ్డి, మద్దిలేటి, చల్లా మదు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 3వేలు నిరుద్యోగ భృతి

**- టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల ఏప్రిల్ 06:** రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు చేయూతనిచ్చేందుకు టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ప్రతినెల రూ. 3వేలు చొప్పున నిరుద్యోగ భృతి ఇవ్వనన్నట్లు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక 16వ వార్డు వాసవి కాలనీ నందు వీరేంద్ర సింహారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోను లో ఉన్న సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య అధికమైందని, పారిశ్రామిక రంగం వెనుకబడటంతో ఈ సమస్య తీవ్రంగా ఉందన్నారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు పారిశ్రామిక రంగం ఊపందుకుందని అప్పట్లో నిరుద్యోగ సమస్య అంతగా లేదన్నారు. టిడిపి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండు సమానంగా పాలన సాగేదని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ల విజ్ఞప్తి చేశారు. నంద్యాల ఎమ్మెల్యేగా ఎన్ఎండి ఫరూక్‌ని , నంద్యాల ఎంపీగా బైరెడ్డి శబరిని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథరెడ్డి , కృష్ణారెడ్డి , ప్రభాకర్ రెడ్డి , సత్యం , ముజాహిద్ , కాసిం , భవనాసి సుబ్రహ్మణ్యం , సుధాకర్ , బద్రి శెట్టి రవికుమార్ , తిరువీధి ప్రసాద్, నూకల లక్ష్మి , భరత్ , పువ్వాడ శీను , తిరువీధి మణికంఠ , తిరువీధి నాగరాజు పాల్గొన్నారు.

## ఆటోనగర్ ప్రజలకు అండగా ఉంటా...

**- మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల ఏప్రిల్ 06:** నంద్యాల ఆటోనగర్‌లో అనేక సమస్యలు తిష్టవేసాయని వాటి పరిష్కారంతో పాటు మీకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం నంద్యాల ఆటోనగర్ అసోసియేషన్ అధ్యక్షులు జాకిర్ అధ్యకతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ.. నంద్యాల ఆటో నగర్ ఏర్పాటుకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేశారని గుర్తు చేశారు. ఆటో నగర్ లో అనేక సమస్యలు ఉన్నాయని, వాటిపరిష్కారం కోసం వైసీపీ ప్రభుత్వం పనిచేయలేదని, ఈ ఎన్నికల్లో టీడీపీని గెలిపించుకొని మళ్ళీ చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకొని ఆటోనగర్ సమస్యలు పరిష్కరించుకుందామని అన్నారు. నంద్యాల టీడీపీ పార్లమెంట్ అభ్యర్థిగా నా కూతురుడా" బైరెడ్డి శబరి, అసెంబ్లీ అభ్యర్థిగా సీనియర్ నాయకులు ఎన్ ఎండి ఫరూక్‌లు పోటీ చేస్తున్నారని వారిద్దరిని గెలిపించుకుందామన్నారు. ఆటోనగర్ అసోసియేషన్ అధ్యక్షులు జాకిర్, ఉపాధ్యక్షులు రామతీర్థం బాషా లు మాట్లాడుతూ సుమారు ఐదు వేల కుటుంబాల కార్మికులు ఆటోనగర్ పై ఆధారపడి జీవిస్తున్నారని, ఆటోనగర్ లో అంతర్గత రోడ్లు, మంచి నీటి సౌకర్యం కూడా లేదని, వాటి పరిష్కారం కోసం బైరెడ్డి కృషి చేయాలని కోరారు. టీడీపీకి సంపూర్ణ మద్దతు ఇస్తామని, నంద్యాల ఎంపీ గా బైరెడ్డి శబరి ని, ఎమ్మెల్యే గా ఎన్ ఎండి ఫరూక్ ను గెలిపించుకుంటామని తెలిపారు. ఈ సమావేశానికి వందలాది కార్మికులు హాజరయ్యారు.



## అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన ఐదు కుటుంబాలను ఆదుకున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ



**ఆంధ్ర ప్రగతి/వెలుగోడు ఏప్రిల్ 06:** బండి ఆత్మకూరు మండలం కడమల కాల్వ గ్రామంలో గ్రామంలో ఎస్సీ కాలనీలో నివసించే ఐదు పేద కుటుంబలైన .......నల్లబోతుల పద్మావతి,మేకల నాగలక్ష్మి,చెన్నూరు లీలమ్మ,పొనగంటి జమ్మక్క,పొనగంటి వరలక్ష్మి,, ల కొట్టములు ఈనెల 1 వ తేదీన. తెల్లవారుజాము నా తమ కొట్టములు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై సర్వం కోల్పోవడం జరిగింది మీడియా ద్వారా, స్థానిక రెడ్ క్రాస్ సభ్యుల ద్వారా విషయం తెలుసుకున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ వారు, జిల్లా కలెక్టర్ సూచన మేరకు మానవతా దృక్పథంతో అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకి ఒక్కొక్కరికి ఒక ఇంటి/వంట సామాగ్రి (కిచెన్ కిట్టు), హైజిన్ కిట్స్, దుప్పట్లు , తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకోవడానికి టార్పల్లిను సహాయంగా అందజేసి కుటుంబాన్ని ఆదుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, బండి ఆత్మకూరు మండల సభ్యులు శ్రీనివాసులు, షరీఫ్, మెహన్,సుబ్బారాయుడు, నారాయణ, రామకృష్ణ, డీఎఫ్ఓ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ సహకారంతో జిల్లాల్లో ఉండే చెంచుల కోసం కొన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అగ్ని ప్రమాదానికి గురై నష్టపోయిన నిరుపేదల కుటుంబాలకు కూడా ఆదుకుంటామని తెలిపారు.

## వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

**- కానాల నాయకులు టిడిపిలో చేరిక**





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల రూరల్ ఏప్రిల్ 06:** నంద్యాల నియోజకవర్గంలో కానాల గ్రామ నాయకులు , కానాల మాజీ సర్పంచ్ బి తులసమ్మ , విజయ్ శేఖర్ రెడ్డి , కిరణ్ కుమార్ రెడ్డి , ప్రదీప్ కుమార్ రెడ్డి లతోపాటు 50 మంది నాయకులు చంద్రబాబు నాయుడు విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది వారికి మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ , రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డి , నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో గ్రామాలను సర్వనాశనం చేస్తున్న ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని, పంచాయతీలకు ఉన్న నిధులను వాడుకొని పంచాయతీలకు కోత విధించారని గ్రామాలలో అభివృద్ధి లేక సరైన సౌకర్యాలు లేక ప్రజలు అల్లాడిపోతున్నారని. ప్రజలపై పెను బారాలు మోపి ప్రజల నడ్డి విడిస్తున్న ప్రభుత్వం ఈ వైసీపీ ప్రభుత్వం అని మండిపడ్డారు . కాబట్టి గ్రామాలను అభివృద్ధి చేయాలంటే చంద్రబాబునాయుడు అధికారంలోకి రావాలని 2024 మే 13న జరిగే ఎలక్షన్లలో రెండు ఓట్లు ఎమ్మెల్యేకి ఎంపీకి వేసి కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు అలాగే నంద్యాలలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్ఎండి ఫరూక్ ని టిడిపి ఎంపీ అభ్యర్థిగా బైరెడ్డి శబరిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని వారు కోరారు.

## జగన్ మైనార్టీల ద్రోహి.. వైసీపీలో మైనార్టీలకు ప్రాధాన్యత లేదు..!

**- మాజీ మంత్రి ఎన్ఎండి**

**- వైసిపి ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ సంచలన వ్యాఖ్యలు**

**- మాజీమంత్రి ఎన్ఎండి ఫరూక్ కలిసిన ఎమ్మెల్సీ ఇక్బాల్**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల ఏప్రిల్ 06:** జగన్మోహన్ రెడ్డి మైనార్టీల ద్రోహిఅని, వైసీపీ లో మైనార్టీలకు ప్రాధాన్యత లేదని ఎమ్మెల్సీ రిటైర్డ్ ఐపీఎస్ అధికారి మహమ్మద్ ఇక్బాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం నాడు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ ని రిటైర్డ్ ఐపీఎస్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ ఇక్బాల్ ొకలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. ఇక్బాల్ నన్ను కలవడం చాలా సంతోషంగా ఉందని వారితో శాసనమండలిలో ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తులలో ఇక్బాల్ కూడా ఒకరన్నారు. ముఖ్యంగా మైనార్టీ హక్కుల గురించి మైనారిటీ పరిరక్షణ గురించి పోరాటం చేసే వ్యక్తులలో ఇక్బాల్ కూడా ఉంటారన్నారు . త్వరలోనే వారు మనందరికీ మంచి నిర్ణయం తెలియజేయబోతున్నారని తెలియజేశారు. రిటైర్డ్ ఐపీఎస్ ఎమ్మెల్సీ ఇక్బాల్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి మైనార్టీల ద్రోహి అని ప్రభుత్వంలో వ్యవస్థలు నిర్వీర్యం చేస్తున్నారన్నారు. అలాగే బై జూన్ భారీ స్కాం , లిక్కర్ మరో భారీ స్కాం ఇలా ఎన్నో చేసుకుంటూ పోతున్నారన్నారు. మైనార్టీలకు వైసీపీలో సముచిత స్థానం దక్కడం లేదన్నారు. సిఎఎ వైసిపి దుష్ప్రచారం చేస్తుందని దానికి మద్దతు ఇచ్చింది వైసీపీ ప్రభుత్వమే అన్నారు వైసిపిలో గౌరవం లేకపోవడంతో బయటికి వచ్చేసా అన్నారు. అలాగే ఫార్మేట్ లో ఎమ్మెల్సీ పదవికి వైఎస్ఆర్సిపి ప్రాథ మిక సభ్యత్వానికి రాజీనామా చేశానన్నారు. ప్రజలు సంక్షేమంగా ఉండాలంటే వ్యవస్థలలో మార్పు రావాలన్నారు ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో ధరలన్నీ పెంచేసి ప్రజలపై పెను భారం మోపుతుం దన్నారు. మైనారిటీ హక్కుల పరిరక్షణకు మరియు ప్రజల సంక్షేమం కోసం వీటన్నిటి కి న్యాయం జరగాలంటే సరైన నాయకుడు కావాలన్నారు అలాగే మైనార్టీలు అభివృద్ధి చెందాలన్నా మైనార్టీ ఆస్తులు కాపాడుకోవాలన్న వక్ బోర్డు ఆస్తులు కాపాడుకోవాలన్న అదొక చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని మంచి విజనరీ లీడర్ ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దే ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు గారే అన్నారు. కావున రెండు రోజుల్లో మీకు ఒక మంచి శుభవార్త తెలియజేస్తానన్నారు.



# పొన్నపురం ప్రతి గడపలో వైసీపీఎమ్మెల్యే అభ్యర్థి శిల్పారవిరెడ్డికి హారతులు ఇచ్చి ఆశీర్వదించిన మహిళలు

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల ఏప్రిల్ 06:** నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 19 వ వార్డు కొన్నాపురంలో కౌన్సిలర్ పరుచూరి నారాయణమ్మ వార్డు ఇన్చార్జ్ పరుచూరి శ్రీరాములు ఆధ్వర్యంలో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ప్రతిపక్ష పార్టీలపై ప్రతిపక్ష నాయకుల తీరుపై తనదైన శైలిలో విమర్శలు సంధించిన ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి.పేదలపై (టిడిపి) పెత్తందారుల అక్కసు ఇప్పుడే ఇలా ఉంటే పొరపాటున అధికారం చేపడితే పరిస్థితి ఏంటని , ప్రజలకు సేవలు అందించే వాలంటీర్ వ్యవస్థ పై విషం కక్కుతున్న ప్రతిపక్షాల తీరు బాధాకరమని విమర్శించిన ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి.నాడు నేడు ద్వారా నంద్యాల నియోజకవర్గంలో ఉన్న పాఠశాలలను ప్రవేటు పాఠశాలలకు దీటుగా ఏర్పాటు చేశాం.ప్రజల సమస్యల కోసం గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సమస్యలను పరిష్కరించాం.గ్రామాలలో రైతులు సుదూర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశాం.అలాగే మిర్చి రైతులు గుంటూరుకు వెళ్లే అవసరం లేకుండా నంద్యాల టేక్కే మార్కెట్ యార్డ్ నందు మిర్చి యార్డు ఏర్పాటు



చేశాం.నంద్యాలలో పేద ప్రజల కోసం శిల్ప సేవా సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తే వాటిపై కూడా దృశప్రచారం చేస్తూన్నారు ఏనాడైనా పేద ప్రజల కోసం ఒక సేవా కార్యక్రమాన్ని కూడా నిర్వహించని తెలుగుదేశం నాయకులకు ప్రజల ఓట్లు కావాలి తప్ప ప్రజల కష్టాలని తీర్చాలన్న లేదని ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పామ్ షావలి, రెండవ పట్టణ అధ్యక్షుడు పున్నా శేషయ్య, జే సి ఎస్ కన్వీనర్ దాల్మిల్ అమీర్, వార్డు వైసిపి



నాయకులు నాగేశ్వరరెడ్డి, మధు గౌడ్, బండపల్లి మద్దిలేటి ,ఎరుకలి కృష్ణ, రేవూరి లక్ష్మీదేవి ,కాజా శ్రీనివాసులు, నాసరి సుంకన్న, బోడెన్న ,రాజు ,సుబ్బ, గోవిందరాజులు, తిరుపాలు, సంజన ,నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు ,ప్రసాద్ గురువయ్య ,బ్రహ్మం ,నాసరి సుబ్బయ్య, పుల్లయ్య, శ్రీకాంత్, బలిజ పుల్లయ్య, నల్ల బోతుల సుంకన్న, కత్తి మద్దిలేటి మనోజ్ ఓబులేసు దాసరి సుబ్బి కరుణాకర్ సందీప్ నాగయ్య లక్ష్మణ్ తిమ్మరాజు అశోక్ మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# శాంతిగా, స్వేచ్ఛగా, న్యాయంగా ఎన్నికలను నిర్వహించే బాధ్యత డిఇఓలు, ఎస్పీలదే

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, ఏప్రిల్ 06:** రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛగా మరియు న్యాయబద్ధంగా నిర్వహించాల్సిన బాధ్యత జిల్లా ఎన్నికల అధికారులు మరియు ఎస్పీలపైనే ఉందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, పోలీస్ సూపరింటెండెట్లు, పోలీస్ కమిషనర్లతో ఆయన మీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను, తీసుకుంటున్న చర్యలను మరియు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్టంగా అమలుపర్చే అంశాలను సమీక్షించారు.కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు, జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి, జాయింట్



కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎలాంటి హింసకు, రీపోలింగ్ కు తావులేకుండా పటిష్టమైన భద్రతా చర్యలను చేపట్టాలన్నారు. గంజాయి, లిక్కర్, నగదు, ఉచితాల అక్రమ రవాణాపై పటిష్టమైన నిఘా ఉంచాలని, రాష్ట్రాల సరిహద్దులు, జిల్లాల సరిహద్దుల్లో ఉండే చెక్ పోస్ట్ లో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, వ్యక్తులు రూ.50 వేలకు మించి నగదు కలిగి ఉంటే వెంటనే జప్తుచేయాలని, వ్యాపారులు, సాదారణ పౌరుల విషయంలో ఆచితూచి అడుగువేయాలని, వారిని ఎటు వంటి ఇబ్బందులకు గురిచేయవద్దన్నారు. నగదు జప్తు కేసులను 24 గంటల్లోనే పరిష్కరించాలని, ఇందుకై రాష్ట్ర మంతా ఒకే విదానాన్ని అనుసరించేలా త్వరలో ఎస్.ఓ.పి.ని రూపొందించి కమ్యునికేట్ చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన ఫిర్యాదులపై తక్షణమే చర్యలు చేపట్టాలని, తమ కార్యాలయం నుండి పంపించే ఫిర్యాదులపై జిల్లా స్థాయిలోనే సమగ్రమైన విచారణ జరిపి చర్యలు తీసుకున్న తదుపరి మాత్రమే నివేదిక పంపాలని ఆదేశించారు.

# అటవీ సంపదను సీజ్ చేసిన ఫారెస్ట్ అధికారులు





**ఆంధ్ర ప్రగతి/నంద్యాల ఏప్రిల్ 06:** నంద్యాల జిల్లా శ్రీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీఅనురాగ్ మీనన్ ఆదేశాల మేరకు నంద్యాల పట్టణం లోని సాయి బాబా నగర్ ప్రాంతం నందు అటవీ సంపద ఉన్నదని సమాచారం రావడంతో నంద్యాల ఫారెస్ట్ రేంజ్ అధికారి దినేష్ కుమార్ రెడ్డి మరియు వారి సిబ్బంది శ్రీమతి హైమావతి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీ జాకీర్ హుస్సేన్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మరియు ఇతర సిబ్బందితో కలిసి ,,సోదాలు చేయడం ద్వారా అక్కడ అక్రమంగా నిలువ ఉంచిన అడవి సంపద అయినటువంటి పట్టుడు కర్రలు, దోమతెర కర్రలు చిక్కినవి ఆ సరుకు మొత్తం డిప్యూటీ డైరెక్టర్ వారి ఆదేశాల మేరకుకేసు నమోదు చేసి సీజ్ చేసిన అటవీ సంపదను గాజులపల్లి (ఆర్ఎస్)డిపోకు ,తరలించడం అయినది.

# డోన్‌లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఆంధ్ర ప్రగతి/డోన్ ఏప్రిల్ 6:** డోన్ పట్టణంలో పార్టీ కార్యాలయం లో పార్టీ జండా ఎగరవేసి, పార్టీ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుకుంటూ, మిఠాయి పంచుకున్నారు, బీజేపీ నాయకులు మాట్లాడుతూ కోట్లాది భారతీయుల ఆకాంక్షలను నెరవేర్చడానికి అనుక్షణం విలువలతో కూడిన రాజకీయాలు చేస్తూ,పార్లమెంట్ లో 2 సీట్లతో మొదలై నేడు పూర్తి మెజార్టీతో కేంద్రంలో,దాదాపు 20 రాష్ట్రాలలో ప్రజల ఆశీర్వాదంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీజేపీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ.శ్యామా ప్రసాద్ ముఖర్జీ వేసిన పునాదులపై నిర్మితమై,దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రవచించిన ఏకాత్మ మానవతావాదానికి కట్టుబడిసమాజంలో చివరి వ్యక్తికి ప్రయోజనం చేకూరాలన్న అంత్యోదయ ఆచరిస్తూ,అటల్ జి, అద్వానీ జి తదితర అగ్రనేతల మార్గదర్శనంలో..జగత్ ప్రకాష్ నడ్డా గారి నాయకత్వంలో ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించి...నరేంద్ర మోదీ గారి నేతృత్వంలో ప్రపంచంలో భరతమాతను విశ్వ గురువుగా నిలిపే యజ్ఞంలో భాగమైన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలుకు అభిమానులుకు ,మద్దతుదారులకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు, ఈ కార్యక్రమం లో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్ రెడ్డి, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఆర్మీ రామయ్య, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కోడి అశోక్ కుమార్, ప్యాపిలి మండలఅధ్యక్షులు దామోదర్నాయుడు, ఎస్ సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓబయ్య, మాజీ జిల్లా కార్యదర్శి రామచంద్ర నాయుడు, బీజేపీ కార్యకర్తలు చరణ్, మల్లికార్జున, మరియు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాజకీయాలలో ముస్లింల ప్రాధాన్యతను పెంచిన చరిత్ర తెలుగుదేశం పార్టీదే.!: నారా భువనేశ్వరి

**- ముస్లిం సోదరీమణులతో మాటామంతీ విజయవంతం**

**- వేల సంఖ్యలో పాల్గొన్న మైనార్టీ మహిళలు**



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల ఏప్రిల్ 06:** రాజకీయాలలో ముస్లింల ప్రాధాన్యతను పెంచిన చరిత్ర తెలుగుదేశం పార్టీ దేనని నారా భువనేశ్వరి అన్నారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు నంద్యాల పట్టణ శివారులో బిల్లాపురం వెళ్లే దారిలో ఉన్న ఎస్ ఎన్ ఫంక్షన్ హాల్ నందు ముస్లిం సోదరీమణులతో మాట మంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముస్లిం సోదరీమణులతో మాటామంతీ కార్యక్రమం విజయవంతం అయిందని మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ తెలియజేశారు. ముఖ్యఅతిథిగా నారా భువనే



శ్వరి హాజరై మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు అఘాయిత్యాలు చాలా పెరిగిపో యాయని, వాటన్నిటిని అరికట్టాలంటే మహిళలోకం అంతా ఒకటి కావాలన్నారు. నంద్యాలలో వైసీపీ వాళ్ళ వేధింపుల వల్ల బలవన్మరణానికి పాల్పడిన అబ్దుల్ సలాం కుటుంబమే గుర్తుకు వస్తుందని, అదేవిధంగా ఏ తప్పు చేయని చంద్రబాబు ని వైసీపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసిన ఘటనే గుర్తుకొస్తుంది. అటువంటి నంద్యాలలో ముస్లిం సోదరీమణులతో మాటామంతీ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. రంజాన్ ఉపవాస దీక్షలు చేస్తూ కూడా, నన్ను కలవడానికి వచ్చిన ముస్లిం సోదరీమణుల అభిమానానికి ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయ్యాన న్నారు . అలాగే సమ సమాజ నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి



కట్టుబడి ఉందని. ముస్లిం మైనారిటీలకు సంక్షే మాన్ని అందిస్తూనే, రాజకీయాలలో ముస్లింల ప్రాతినిధ్యాన్ని పెంచిన చరిత్ర తెలుగుదేశం పార్టీదన్నారు. సమాజంలో అన్ని వర్గాలు అభివృద్ధిని సాధించి, మెరుగైన జీవితాన్ని అందుకునేలా చేయడమే చంద్రబాబు ఆశయం, లక్ష్యం అని తెలియజేశారు. నంద్యాల టిడిపి ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, నంద్యాల టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎం డి ఫిరోజ్, మాజీ మంత్రివర్యులు భూమా అఖిలప్రియ, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తులసి రెడ్డి, ఏవిఆర్ ప్రసాద్, జిల్లెల్ల శ్రీరాములు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మైనార్టీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శవ రాజకీయాలు చేయడంలో జగన్ రెడ్డి మించిన వ్యక్తి దేశంలోనే లేడు

**- జగన్ రెడ్డి ఆడిన పెన్షన్ డ్రామాలో 32 మంది అవ్వాతాతలు మరణించారు - తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి తాతి రెడ్డి తులసి రెడ్డి**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల,ఏప్రిల్ 06:** శవ రాజకీయంలో జగన్ రెడ్డి పీహెచ్ డీ చేశాడని, దేశంలోనే శవ రాజకీయాలు చేసే ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డే అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతి రెడ్డి తులసి రెడ్డి. ఎద్దేవ చేశారు. శనివారం విజయ కిరణం ప్రతినిధి తో మాట్లాడుతూ ."జగన్ రెడ్డి నాలుగు సంవత్సరాల 11 నెలల పాలనా కాలంలో ప్రజలకు చేసిన మంచి ఏమి లేదు. అందుకే ప్రతి నెల 1వ తేదీన ఇవ్వాల్సిన పెన్షన్‌ను కేవలం రాజకీయ లబ్ధీ కోసం అవ్వాతాతలను ఇబ్బందులు పెట్టాడు. జగన్ రెడ్డి ఆడిన పెన్షన్ డ్రామాలో 32 మంది అవ్వాతాతల మరణానికి కారణమయ్యాడు. 2014లో తండ్రి చావును అడ్డుపెట్టుకొని రోడ్ల మీదకు వచ్చి ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నించాడు. 2019లో బాబాయి మరణంతో రాజకీయ లబ్ధీ పొందాడు. ఇప్పుడు అవ్వాతాతల మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు అడ్డుపెట్టుకొని తిరిగి అధికారంలోకి రావాలని చూస్తున్నాడు. దేశంలో శవ రాజకీయాలు చేసే ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి. పెన్షన్ కోసం వెళ్ళి అవ్వాతాతలు మరణించిన దాఖలు ఎన్నడూ ఎక్కడా లేవు. ప్రజల్లో జగన్ రెడ్డిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని కావాలనే అవ్వాతాతలను మరణానికి ప్రభుత్వం కారణమైంది. 32 మంది అవ్వాతాతల మరణానికి సీఎం జగన్ రెడ్డి, సీఎస్ జవహర్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, సెర్ప్ సెక్రటరీ మురళీధర్ రెడ్డిలే కారకులు. ముఖ్యమంత్రి బినామీ కాంట్రాక్టర్ల కోసం వారం మునుపే రూ.13 వేల కోట్లను డ్రా చేసి రూ.12.95 వేల కోట్లను దోచిపెట్టాడు. మార్చి 31 ఆర్థిక సంవత్సరం ముగింపు, ఏప్రిల్ 1, 2 తేదీలో బ్యాంకులకు సెలవు దినాలని తెలిసి కూడా ఇబ్బందులు సృష్టించి శవ రాజకీయాలు చేయాలని జగన్ రెడ్డి తెరలేపిన డ్రామా ఇది" అని మండిపడ్డారు. శవరాజకీయాలు జగన్ రెడ్డికి కొత్తేమి కాదు."శవ రాజకీయాలు చేయడం వైసీపీకి, జగన్ మోహన్ రెడ్డికి కొత్తేమి కాదు. తండ్రి శవాన్ని పక్కనపెట్టుకొని ముఖ్యమంత్రి పీటం కోసం సోనియా గాంధీ మీదకు ఒత్తిడి తీసుకువచ్చాడు. తండ్రి చావును రిలయన్స్ కంపెనీపై నెట్టేసి సోనియా గాంధీ సాయంతో బెయిల్‌పై బయటకు వచ్చిన వ్యక్తి జగన్ రెడ్డి. కానీ అధికారంలోకి వచ్చాక రిలయన్స్ వారికే రాజ్యసభ సీటు ఇచ్చాడు. బాబాయి శవాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయ లబ్ధీ పొందాడు. అవినీతి, దొంగ ముఠాకోరుల ముఖ్యమంత్రిని ఇంటికి పంపించాలని రాష్ట్ర



ప్రజలు ఎదురు చూస్తున్నారు. లేకపోతే రాష్ట్రంలో ఎంకెందరో ప్రజల మరణానికి కారణమవుతాడని భయపడుతున్నారు. చంద్రబాబు వస్తేనే రాష్ట్రం బాగుపడుతుందని రాష్ట్ర ప్రజలు చెబుతున్నారు. వైసీపీ నాయకులు మాటలను ప్రజలు నమ్మటం లేదు. అందుకే ఏదో రకంగా ప్రజలను మభ్య పెట్టాలని పన్నాగాలు పన్నుతున్నారు. నిజంగా పెన్షన్ దారుల పట్ల జగన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే పెన్షన్ డబ్బులను వారం రోజుల ముందే ఎందుకు డ్రా చేయలేదు? రెండు, మూడు నెలల క్రితమే బటన్ నొక్కిన చేయూత, విద్యా దీవెన, ఈబిసి నేస్తం డబ్బులు ఎందుకు ఇంతవరకు డిపాజిక్ కాలేదు? ఆరోగ్యశ్రీ నిలిపేస్తామని ప్రైవేటు ఆసుపత్రులు నోటీసులు పంపుతున్నా వారికి బిల్లులు విడుదల చేయడం లేదు. జనవరి నెల నుంచి ఇప్పటివరకు మొత్తంగా 4 పథకాల మీద బటన్ నొక్కి డబ్బులు వేయలేదు కానీ బినామీ కాంట్రాక్టర్లకు మాత్రం జగన్ రెడ్డి దోచిపెట్టాడు. వాటితో పాటే పెన్షన్ సొమ్మును కూడా డ్రా చేసి ఉంటే ఒక్క అవ్వాతాత చనిపోయేవారు కాదు. గత 6 రోజుల నుంచి జగన్ రెడ్డి ఆడిన డ్రామా మొత్తం ప్రజలు గమనించారు. పెన్షన్‌లు కావాలనే ఆలస్యం చేసిన, అవ్వాతాతల మరణానికి కారణమైన వారందరిపైనా క్రిమినల్ కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేయాలి" అని డిమాండ్ చేశారు.